# ఖాళీ పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తు చేసుకోండి

## - ఐసిడిఎస్ పిడి లక్ష్మీకుమారి

**శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఆగస్టు 18, ప్రభాతవార్త**

ఐసిడిఎస్ మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ నందు జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న జిల్లా కో ఆర్డినేటర్, బ్లాక్ కో ఆర్డినేటర్, జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టు భర్తీ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని శుక్రవారం ఐసిడిఎస్ డిపి లక్ష్మీకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా స్పాన్సర్ చేయబడుతున్న ఐసిడిఎస్ వ్యవస్థను బలోపేతం చేసి పోషణ స్థాయిని మెరుగుపరిచే ప్రాజెక్టునందు ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకం చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె తెలిపారు. జులై 1,2023 నాటికి వయస్సు 25 సంవత్సరాల నుండి 42 సంవత్సరాలు దాటరాదని, ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు 5 సంవత్సరాల సడలింపు కలదని ఆమె తెలియజేశారు. ఈ దరఖాస్తులను ఆగస్టు 19వ తేది ఉదయం 10:00 గంటల నుండి 26వ తేది సాయంత్రం 05:00 గంటలలోపు జిల్లా మహిళా, శిశుసంక్షేమ సాధికారిణి వారి కార్యాలయం నందు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయబడిన విద్యార్థుల అనుభవ ధృవ పత్రాలను గడువులోగా సమర్పించాలన్నారు. గడువు తీరిన తరువాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పోస్టు ఒకటి, బ్లాక్ కో ఆర్డినేటర్ పోస్టు ఒకటి ఉండగా కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నందు డిగ్రీ లేదా డిప్లొమా కలిగి ఉండాలన్నారు. కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టుకు మేనేజ్‌మెంట్ సోషల్‌సైన్స్ న్యూట్రీషియన్ నందు డిగ్రీ లేదా తత్సమాన పిజి డిప్లొమా కలిగి ఉండాలన్నారు. పై పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక సంవత్సర కాల పరిమితితో భర్తీ చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు http://srisathya-sai.ap.gov.in/login.apo వెబ్‌సైట్ నందు దరఖాస్తు ఫారంను డౌన్‌లోడ్ చేసుకొని నోటిఫికేషన్ ప్రకారం నిర్దేశించిన ధృవపత్రములతో తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. ఎటువంటి కారణం లేకుండా ఈ ప్రకటనను సవరణలకుగాని, రద్దు పరిచేందుకుకానీ జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్‌కు పూర్తి అధికారాలు ఉన్నట్లు ఆమె తెలియజేశారు.

## ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 20న ప్రవేశపరీక్ష

**పుట్టపర్తిరూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్షల ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమము, సాధికారత అధికారి ఐ.శివరంగ ప్రసాద్ తెలియజేశారు. ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, కావున అభ్యర్థులు వారికి కేటాయించిన సెంటర్లకు అరగంట ముందే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లను https://apst-dc.apcfss.in/ వెబ్ సైట్ నందు డౌన్‌లోడ్ చేసుకొని వ్రాతపరీక్షకు హాజరు కావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో తెలుగుదేశం నాయకుడి అకాల మరణం

**అగళి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్లికెర పంచాయితీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాసప్ప (40) గురువారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దాసప్ప తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఉపాధి కోసం బెంగుళూరుకు వెళ్లారు. బెంగుళూరులో పని అనంతరం ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం రూపంలో దాసప్పను మృత్యువు కబలించింది. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. ఎంతో చురుకుగా తెలుగుదేశం పార్టీలో వ్యవహరించే దాసప్ప మృతి పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దాసప్ప మృతితో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.


మృతి చెందిన దాసప్ప (ఫైల్‌ఫోటో)

## ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవం

**అగళి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండలానికి సరిహద్దులో ఉన్న రత్నగిరి గ్రామంలో వెలిసిన పురాతన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పూజారి జ్ఞానేంద్ర ఆచార్, దేవి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. నిజశ్రావణంలో మొదటి శ్రావణ శుక్రవారం కావడంతో రొళ్ల, అగళి మండలాల నుంచే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు దేవి పూజలో పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ మండలి వారు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కొల్హాపురి మహాలక్ష్మికి పూజలతోపాటు గంగాదేవి పూజ కూడా మహిళలు చేసి మొక్కులు తీర్చుకుంటారు.



# నాడు-నేడు

## - నాడు సంక్షేమ హాస్టళ్లకు అన్ని వసతులు కలవు
## - నేడు సంక్షేమ హాస్టళ్లకు వసతులు కరువు
## - మడకశిర ఎస్సీ హాస్టల్ బాలికలకు నీటి సౌకర్యం కల్పించలేని ప్రజా ప్రతినిధులు వారి పదవులకు వెంటనే రాజీనామా చేయాలి

**మడకశిర టౌన్, ఆగస్టు 18 ప్రభాత వార్త :** పట్టణంలోని సాయినగర్‌లో ఉన్నటువంటి ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించలేని ప్రజా ప్రతినిధులు మీ పదువులకు వెంటనే రాజీమానా చేయాలని డిమాండ్ చేశారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్య క్షులు మురళీమాట్లాడుతూ.. పేద విద్యా ర్థులు అంటే అంత చులకన పేరుకు సంక్షేమ వసతిగృహాలు కనీస సౌకర్యాలు కరువు చదువుకోవాల్సిన సమయంలో విద్యార్థులకు నీటిసౌకర్యం కరువు. గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని గొప్పా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు లారా స్థానిక మడకశిర ఎస్సీ బాలికల విద్యార్థులతో మున్సిపల్ ఆఫీస్ పరిధిలోని నీటి సొంపు ద్వారా బకెట్లతో నీటిని హాస్టల్‌కి మోసుకెళ్లే స్థితికి తీసుకురావడం మీకు సమంజసమేనా ఏ ఒక్క రోజైనా మీరు బాలురు బాలికల హాస్టల్‌ను సందర్శించిన దాఖలాలులేవు కనీసం ఇప్పటికైనా సంక్షేమ బాలుర వసతి గృహాలను నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులారా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కన్నా మన స్థానిక మడకశిరలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు అయిన కల్పించాలని డిమాండ్ చేశారు.


టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పిఆర్ మురళీబాబు

## ఆధార్‌కార్డులపై దరఖాస్తుల స్వీకరణ

**గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** నూతనంగా ఆధార్‌కార్డులకు దరఖాస్తులు, సవరణలకై ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు హెడ్‌పోస్టాఫీసు పోస్టుమాస్టర్ విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ మేరకు చిరుమానా మార్పులు, ఆధార్‌కార్డులో సవరణలు, అదేవిధంగా నూతనంగా ఆధార్‌కార్డుల కోసం అర్హత వున్న వారు పోస్టాఫీసులో దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు తగు ఆధారాలను సమర్పించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## టిఎన్‌టియుసి మడకశిర కమిటీ ఎన్నిక

**మడకశిర టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు ఆదేశాలు మేరకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు ఆదేశాల మేరకు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో మడకశిర నియోజకవర్గం నియమించడం జరిగింది. మడకశిర నియోజకవర్గ టిఎన్‌టి యుసి అధ్యక్షుడిగా బాగేపల్లి రాజుని ఉపాధ్యక్షులుగా రామ చంద్రప్ప, నాగరాజు, పవన్ కార్య దర్శి అలదపల్లిపాండు, అధికార ప్రతినిధులు రఘు, రేవన్న, కార్యనిర్వహక కార్యదర్శిలు గోపీనాథ్, వెంకటేష్, మోహన్,రాధాకృష్ణ, లోకేష్, కార్యదర్శిలు కాటప్ప, సత్యనారాయణగుప్తా, హనుమంతరాయ, కృష్ణప్ప, ప్రేమ కుమార్, సోషియల్ మీడియా కోఆర్డినేటర్‌గా అశ్వర్థ తదితరులను మడకశిర నియోజకవర్గం టిఎన్‌టియుసి కమిటీని నియమించడం జరిగింది.


నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమలతిప్పేస్వామికి ఘనంగా తెలుగు తమ్ముళ్లు సన్మానించారు.

## మృతునికి నివాళులు అర్పించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు

**అగళి, ఆగస్టు 18 ప్రభాత వార్త :** అల్లికెర పంచాయితీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దాసప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి మృతుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంతో చురుకుగా వ్యవహరించే దాసప్ప ఉన్నఫలంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటని గుండుమల అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న గుండుమల

## నీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో చెరువుల తనిఖీ

**గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ సమీపంలోని చెరువుకు కృష్ణాజలాలను మళ్లించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించేందుకు శుక్రవారం నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో అధికారులు, వైకాపా నేతల బృందం సంయుక్తంగా చెరువుల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వైటి చెరువు నుండి గుత్తి చెరువుకు నీటిని మళ్లించే అవకాశంపై వారు పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో భూగర్భజలాలు అడుగంటిన నేపథ్యంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆదేశాలతో వారు ఈ పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. సాధ్యమైనంత త్వరగా కృష్ణా జలాలను చెరువుకు మళ్లించేందుకు తగు ప్రణాళిక రూపొంది స్తామని ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎఇసాయిరాం, మున్సిపల్‌కమీషనర్ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, కౌన్సిలర్లు శివ,నజీర్, నరేష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా తూములమరమ్మతు, కాలువలపునరుద్దరణ చర్యలు చేపట్టేందుకు అంచనాలు రూపొందిస్తామని అధికారులు పేర్కొన్నారు.


చెరువులను పరిశీలిస్తున్న దృశ్యం

## గొర్రెల సంరక్షణపై శిక్షణ

**గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** గొర్రెల పెంపకం వాటి సంరక్షణ పట్ల పెంపకందారులు వ్యాధుల నివారణ ముందస్తుగా టీకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని న హాయ న ం చాలకులు డాక్టర్ రామసుబ్బారెడ్డి సూచించారు. స్థానిక పశువైద్య ఆసుపత్రిలో శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలయాజమాన్యపద్ధతి, పోషణ,సంరక్షణ,తదితర అంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎడిఎడాక్టర్‌భారతి, డాక్టర్ ప్రదీప్, సిబ్బంది బాలాజీనాయక్, పవన్, స్వరూపా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


శిక్షణలో అధికారులు పాల్గొన్న దృశ్యం

## వైద్యవిద్యార్థిని అదృశ్యం - కేసు నమోదు

**గుంతకల్లు టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** పట్టణ సమీపంలోని తిమ్మాపురం గ్రామం పరిధిలో వున్న శ్రీవేంకటేశ్వర ఆయూష్ మెడికల్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన వెలుగు చూసింది. వివరాలు ఇలా వున్నాయి. ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామానికి చెందిన ఆదినారాయణ, సంపూర్ణమ్మ దంపతుల కుమార్తె వైద్యవిద్య కోసం ఈ కళాశాలలో చేరింది. గురువారం మధ్యాహ్నం నుండి విద్యార్థిని కనిపించకపోవడంతో కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో కళాశాలకు చేరుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా విద్యార్థినిపై అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదిలా వుండగా విద్యార్థినిల పట్ల కళాశాల యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి డివిజన్ కార్యదర్శి బి.సురేష్ ఆరోపించారు. విద్యార్థినిలు కళాశాల నుండి ఇష్టానుసారంగా బయటకు వెళ్లి వస్తుంటారని, సెక్యూరిటీగార్డ్, మినిట్స్ బుక్స్ సరిగా నిర్వహించడంలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని విద్యార్థిని ఆచూకి తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.


కళాశాల యాజమాన్యంతో మాట్లాడుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు

## మూడు ఏకగ్రీవం - మరో మూడింటికి ఎన్నిక

**గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీగా వున్న వార్డు సభ్యుల ఎంపికకై శనివారం ఓటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా మండలంలోని ఇసురాళ్లపల్లి, అబ్బేదొడ్డి, పెద్దొడ్డి గ్రామాల్లో వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. కాగా చెర్లోపల్లి, ధర్మాపురం, లచ్చానుపల్లి గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నా యి. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకై రెవెన్యూ, మండల పరిషత్, పోలీసుశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.

## మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

### - జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**పెనుకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మత్స్యకారులు జీవనోపాధిని మెరుగుపర్చడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పెనుకొండ మండలంలోని పరిధిలోని కియా పరిశ్రమ ప్రధాన గేటు సమీపంలో ఫిష్ ఆంధ్ర డైలీసడెల్సియస్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, రాష్ట్ర ఫీజు నియంత్రణ మండలి ఛైర్మన్ ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తిక్, యూనిట్ అధికారి నిర్మల పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఫిష్ ఆంధ్ర-ఫిట్‌ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండే చేపలు ప్రజల అవసరాలకు వినియోగించుకోవాలన్నదే ఫిష్ ఆంధ్ర ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఫిష్‌ఆంధ్రస్టోర్ ఏర్పాటుచేయడం లబ్ధిదారులకు సులభతరం చేయడానికి ప్రభుత్వం సరళీకృత అప్లికేషన్ ప్రక్రియ సరళీకృతం చేసిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు 60 శాతం సబ్సిడితో మత్స్య శాఖ ఆధ్వర్యంలో రుణాలు ఇస్తామన్నారు. చేపలు తినడం వల్ల మంచి పోషకాహారం లభిస్తుందని తెలిపారు. గుండె జబ్బులు, మధుమేహం తగ్గుముఖం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫిష్ ఆంధ్ర యూనిట్ ప్రారంభోత్సవ దృశ్యం

## పేద విద్యార్థి చదువులకు చేయూతనందించిన ఎస్‌కెసి ఎండి ఎల్ నారాయణ చౌదరి

**పెనుకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆల్విన్‌కాలనీలో నివాసం ఉంటున్న రవీంద్రనాథ్ కుమారుడు డేనియల్ నాయక్ మెడిసిన్ చదవడానికి ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్న నేపథ్యంలో శ్రీ కృష్ణదేవరాయ కన్‌స్ట్రక్షన్ (ఎస్‌కెసి) ఎండి ఎల్ నారాయణ చౌదరి శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విద్యార్థికి ఆయన రూ.20 వేల నగదును అందజేశారు. భవిష్యత్‌లో విద్యార్థి చదువుకు తన వంతు తోడ్పాటును అందిస్తానని ఎల్ నారాయణ చౌదరి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎల్ నారాయణచౌదరికి విద్యార్థి డేనియల్ నాయక్, తండ్రి రవీంద్రనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నీరుగంటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.


విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎల్ నారాయణ చౌదరి

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీఓ

**గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండలంలో శనివారం జరగనున్న వార్డు సభ్యుల ఎన్నికకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో 4వవార్డుకు జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 109 ఓట్లు వున్నాయి. పోలింగ్ నిర్వహణలో ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రాజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ

## రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ వాసి దుర్మరణం..!

### - ద్విచక్రవాహనాన్ని ఐచర్ ఢీకొట్టడంతో ప్రమాదం

**ఉరవకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త :** పట్టణ శివారు పెట్రోల్ బంకు సమీపంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీకు చెందిన రుద్రాక్షల మనోహర్ అలియాస్ చిన్ని (25) దుర్మరణం పాలయ్యాడు. ద్విచక్ర వాహనంలో ఉరవకొండకు వస్తున్న అతన్ని అనంతపురం వైపునకు వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొట్టింది. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... శివరామిరెడ్డి కాలనీకు చెందిన రుద్రాక్షల మనోహర్ శుక్రవారం తెల్లవారుజామున మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో జరిగిన సమీప బంధువుల పెళ్లికి హాజరై తిరిగి తన ద్విచక్రవాహనంలో ఉరవకొండకు బయలుదేరాడు. అతను పట్టణ శివారు లత్తవరం క్రాస్‌రోడ్డువద్దగల పెట్రోల్ బంకువద్దకు రాగానే ఎదురుగా వేగంగా వచ్చిన అనంతపురం వైపునకు ఉల్లిగడ్డల లోడ్‌తో వెళుతున్న ఐచర్ (నంబర్: ఏపీ39 టీఎన్ 7437) వాహనం బలంగా ఢీకొంది. దీంతో తలకు బలమైన గాయాలై మనోహర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టుకు చెందిన వాహనంలో పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కొడుకులు మహేంద్ర, ధనుష్, ఒక కుమార్తె చంద్రకళ ఉన్నారు. మృతుడు మనోహర్ ఊరూరా తిరిగి గృహ అవసరాలకు ఉపయోగపడే సామాన్లను విక్రయిస్తాడని బంధువులు తెలిపారు. రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబానికి చెందిన మనోహర్ మరణంతో ఆ కుటుంబం దిక్కులేనిదైనందని పలువురు అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రిలో మృతదేహంవద్ద భార్యాబిడ్డలు బోరున విలపించడం అందరినీ కలిచి వేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్.మనోహర్. చిత్రంలో మనోహర్ (ఫైల్‌ఫోటో)

## నేడు పెన్నహోబిళంలో పైలా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు

### - నూతన వధూవరులకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించనున్న ట్రస్టు

**ఉరవకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ తదియ శనివారం ఉదయం 5.50 గంటల నుండి 10.55 గంటల మధ్య ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించడం జరుగుతుందని ట్రస్టు వ్యవస్థాపకులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, పైలా రమాదేవి దంపతులు తెలిపారు. వివాహం చేసుకొనే నూతన వధూవరులకు ట్రస్టు తరపున కుట్టు మిషన్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఉచిత సామూహిక వివాహాలకు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

## చందాలు వేసుకొని హంద్రీనీవా పిల్లకాలువను శుభ్రం చేసుకొంటున్న రైతులు..!

### - ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో రంగంలోకి దిగిన అన్నదాతలు - ప్రధాన కాలువకు నీటిని విడుదల చేయడంతో పిల్ల కాలువలో నీరుపారే మార్గంలేక చర్యలు

**ఉరవకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త :** ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని వేచి చూసి చూసి అలసిపోయిన వజ్రకరూరు మండలం చాబాల రైతులు చేయి చేయి కలిపి హంద్రీనీవా పిల్ల కాలువను తలో కొంత చందాలు వేసుకొని బాగు చేసుకొంటున్నారు. వజ్రకరూరు మండలం రాగులపాడువద్ద హంద్రీనీవా ప్రధాన కాలువపై గల 8వ లిఫ్టు వద్ద నుండి డిస్ట్రిబ్యూటరీ కాలువకు అనుబంధంగా పిల్ల కాలువ హోతూరు, చాబాల మీదుగా వెళుతోంది. ఈ కాలువ గుండా నీరు పారేందుకు వీలులేకుండా పూడిక, ముళ్లచెట్లు, జంబు విపరీతంగా పెరిగిపోగా కాలువకు నీటి విడుదలకు ముందే ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి కాలువను శుభ్రం చేయిస్తారని వేచి చూసిన రైతులు ప్రధాన కాలువకు మల్యాల వద్ద నుండి నీటిని విడుదల చేసి రెండు రోజులైనా స్పందన లేకపోవడంతో చేయి చేయి కలిపారు. పిల్ల కాలువ పొడవునా భూములు కల్గిన చాబాల గ్రామానికి చెందిన రైతులు ఎకరాకు 400 నుంచి 500 రూపాయల చొప్పున చందాలు వేసుకొని దాదాపు లక్ష రూపాయల వరకు పోగుచేసుకొని జేసీబీలను ఏర్పాటుచేసి దగ్గరుండి కాలువలోని అడ్డంకులను శుభ్రం చేసే కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు విలేఖరులతో మాట్లాడుతూ పిల్లకాలువ పొడువునా దాదాపు 8 కిలోమీటర్ల మేర పూడిక, ముళ్లచెట్లు, జంబు పేరుకుపోయిందని కాలువకు నీరు వస్తుందని ఇప్పటికే వందల ఎకరాల్లో మిరప సాగు చేసుకొంటున్నామని అయితే కాలువలో నీరు పారే అవకాశం లేకపోవడంతో సొంత ఖర్చుతో శుభ్రం చేసుకొంటున్నామన్నారు.



హంద్రీనీవా కాలువలో పూడిక, ముళ్లచెట్లు, జంబును జేసీబీలతో తొలగిస్తున్న రైతులు


పిల్ల కాలువ నిండా నీరు పారేందుకు వీలులేకుండా పెరిగిన ముళ్లచెట్లు, జంబు మొక్కలు

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ధర్మవరం, ఆగస్టు 18,ప్రభాతవార్త:** పట్టణంలో యాదవ వీధికి చెందిన వెంకటరాముడు (45) పట్టణ పరిధిలో ఎర్రగుంట హెచ్‌పి గ్యాస్ ఆఫీసులో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగించాడని ఎవరు లేని సమయంలో తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. ఈయనకు భార్య గంగా ,ఇద్దరు కుమారులు ఉన్నారని, ఆత్మహత్యకు గల కారణాలు తెలియవని మృతుడు కుటంబ సభ్యుల పిపాద్యు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.


మృతి చెందిన దృశ్యం

## కార్యకర్తను పరామర్శించిన బిజేపి నాయకులు

**అమరావురం, ఆగస్టు 18,ప్రభాతవార్త:** మండల పరిధిలో పోరెవు గ్రామానికి చెందిన బిజేపి మండల ఉపాధ్యక్షులు బసవేగౌడ్, బెంగళూరులో విక్టోరియా అసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా కిసాన్ మోర్చ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పరామర్శించారు. అతని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు నాగరాజు, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ రంగేగౌడ్, సీనియర్ నాయకులు కెఆర్‌వి గుప్తా, పట్టాణ ప్రధాన కార్యదర్శి శివకుమార్, ప్రజా శక్తి సమితి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయుడు, కిసాన్ మోర్చ కార్యదర్శి, మండల నాయకులు రాజు, నారాయనప్ప, ప్రజు, రామన్న తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న బిజేపి నాయకులు

## నేడు వార్డు ఉప ఎన్నిక

**అమరాపురం, ఆగస్టు 18,ప్రభాతవార్త:** మండల పరిధిలో నిద్రగట్ట గ్రామ పంచాయతీ నాలుగవ వార్డు ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎంపిడిఓ మునిస్వామి, ఏఓ భాస్కర్, ఏంఈఓ వెంకటరమణ నాయక్, గ్రామ కార్యదర్శి ఈరన్న తదితరులు ఎన్నికల సిబ్బందితో కలసి నిద్రగట్టకు తరలి వెళ్లారు.


## మహాశక్తి కార్యక్రమం ద్వారా నిరుపేదల భవిష్యత్తుకు గ్యారెంటీ

**అమరావురం, ఆగస్టు 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తమదేపల్లి గ్రామం నందు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమంపై చైతన్య పథయాత్ర కార్యక్రమంను శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రత్యేకంగ రూపోందించిన భవిష్యత్తుకు గ్యారెంటి పథకాలను వివరించారు. ముఖ్య మంత్రి జగన్ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు మహిళలకు రక్షణ లేకుండ లేకుండ చేస్తున్న వ్యవస్థల నుండి మహిళలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టాలంటే మహిళలు చంద్రబాబుకు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజి ఎంపీపీ కృష్ణామూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల ప్రధానకార్యదర్శ జయరామ్, మహిళ అధ్యక్షురాలు మీనాక్షి, మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, మంజునాథ్, క్లస్టర్ ఇంన్‌చార్జ్ రవి, మాజీ ఎంఎటిసీ చంద్రప్ప. చంద్రశేఖర్ గౌడ్, శివలింగప్ప, హనుమంతరాయ పాల్గొన్నారు.


మహాశక్తి కార్యక్రమ దృశ్యం

## టిఎన్‌టియుసి ఉపాధ్యక్షుడుగా రామచంద్రప్ప

**అమరావురం, ఆగస్టు 18,ప్రభాతవార్త:** మండలంలోని హెమావతీ పంచాయతీ గొల్లమారనపల్లి గ్రామానికి చెందిన రామచంద్రప్పను నియోజకవర్గ టిఎస్‌టియుసి ఉపాధ్యక్షుడుగా ఎంపిక కావడం పట్ల స్థానికి టీడీపీ నాయకులు మరియు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ హార్షం వ్యక్తం చేశారు. నియోవర్గ టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పార్టీలో అన్ని వర్గలకు సముచిత స్థానం కల్పించినట్లు వారు పేర్కోన్నారు.


గొల్లమారనపల్లి రామచంద్రప్ప

